# గద్దర్ ఆశయాలు కొనసాగిస్తాం

**గద్దర్ స్వంత గడ్డపై తూప్రాన్లో కళాకారుల ఆటపాటలు**

**గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ప్రముఖులు**

**తూప్రాన్‌లో గద్దర్ సంస్మరణ సభ**



మెదక్ తూప్రాన్, ఆగస్ట్,28. (వాయిస్ టుడే ప్రతినిధి ): మెదక్ జిల్లా తూప్రాన్ వాస్తవ్యులు హైకోర్టు న్యాయవాదులు మానవ హక్కుల సంఘం డైరెక్టర్ ఎంద్రెల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మన్నే శ్రీనివాసరావు అంబేద్కర్ సంఘం అధ్యక్షతన తూప్రాన్ గద్దర్ ప్రముఖ గాయకులు అలియాస్ విట్టల్ సంతాప సభ , (సంస్మరణ సభ) ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గాయకులు , ప్రజా ప్రతినిధులు సభలో పాల్గొన్నారు. తూప్రాన్ లో గద్దర్ స్మృతి వణం ఏర్పాటు చేసి తూప్రాన్ ముద్దు బిడ్డ ప్రజా యుద్ధ నౌక గద్దర్ ఆశలు, ఆశయాలు కొనసాగిస్తామని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం తూప్రాన్ లో ఏర్పాటు చేసిన గద్దర్ సంస్మరణ సభ కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ యాస భాష తో గ్రామీణ పల్లెటూరు ప్రజలు పడుతున్న భాధలు,కష్టాలు తన పాట ద్వార యావత్ ప్రపంచానికి చాటిన ఘనత గద్దర్ కే దక్కుతుందని అన్నారు. గద్దర్ కుమార్తె వెన్నెల మాట్లాడుతూ నాన్న విడిచిన తూటా లాగా ప్రజలను చైతన్య పరిచేందుకు నిశబ్ద విప్లవం కొనసాగిస్తానని, ఓట్ల విప్లవం తో మార్పు సాధిస్తానని అన్నారు.అనంతరం ప్రముఖ హైకోర్ట్ ,మానవ హక్కుల సంఘం డైరెక్టర్ న్యాయవాది తూప్రాన్ ముద్దు బిడ్డ ఎనరెల్లి వెంకటస్వామి మాట్లాడుతూ గద్దర్ పాట శాశ్వతమని అందుకే గద్దర్ విగ్రహాలు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో వాడ,వాడల, ఊరూరా, అలాగే ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కోరారు. గద్దర్ సతీమణి విమలకు గద్దర్ స్మృతిలో భారత రత్న అవార్డు ఇచ్చి గుర్తించాలని డిమాండ్ చేశారు. తూప్రాన్ లో గద్దర్ అన్న విగ్రహం ఏర్పాటు కు తన సంపూర్ణ ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రముఖ నేపథ్య గాయకురాలు మధు ప్రియ మాట్లాడుతూ తన ఆరేళ్ల ప్రాయంలో వెంటేసుకుని ఊరూరా తిప్పుతు గజ్జకట్టి పాట పాడి తనను ఈ స్థాయికి తిసుకోచ్చిన పాత జ్ఞాపకాలు పాట రూపంలో వినిపించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి దయాకర్, ప్రొఫెసర్ ఐలయ్య, జయరాజు, పాశం యాదగిరి, సీనియర్ జర్నలిస్ట్ జానకిరాం సి ఆర్, గద్దం ప్రశాంత్ కుమార్,మామిడి వెంకటేష్, మన్నే శ్రీనివాస్ రావు, అనిల్, సామల అశోక్, ఆంజనేయులు,గాదె ఇన్నయ్య, జే.పి రాజ్,ఉమర్, మాసాయిపేట యాదగిరి, బాల్ రాజ్ గౌడ్, వరంగల్ శ్రీను,ఎస్.వై.అశోక్, మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్,వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్ లు కోడిప్యాక నారాయణ గుప్త, మామిండ్ల కృష్ణ, బొంది వెంకట్ గౌడ్, రవీందర్ రెడ్డి, శలక రాజేశ్వరా శర్మ,భైరం సత్య లింగం , ప్రవీణ్, కూర్మ శ్రీశైలం, సతీష్ చారి, సుధాకర్ ,తిమ్మాపురం నరసింహులు, సిందేచంద్రం, పసుల నర్సింలు, గజ్జెల్లి బిక్షపతి, గజ్జెళ్ళి కృష్ణ, ఎంఆర్ ఎస్ మండల అధ్యక్షులు సర్గల రాములు, ఏర్పుల బాల్ రాజు ,లక్ష్మణ్ ,సర్గల శ్రీనివాస్,అనిల్, యాదగిరి, బురాన్ బాయ్,సమీర్ , సతీష్ , దామోదర్ రెడ్డి, రమేష్,అహ్మద్, ,హాజరు , అసీప్ ,కళాకారులు , ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణికి 287 ఫిర్యాదులు

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**

కరీంనగర్ ఆగష్టు 28(వాయిస్ టుడే )జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా 287 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి 287 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే అర్జీదారుల ద్వారా సమస్యల గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఓటరు శాతాన్ని పెంచాలని, జిల్లాలోని అన్ని కళాశాలల్లో 18 సంవత్సరాలు పైబడిన వారందరిని ఓటరుగా నమోదు చేయించాలని తెలిపారు. అలాగే కుటుంబంలో అర్హులైన వారు ఓటర్లుగా ఉండేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీకిరణ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ ఆర్డీఓ కె.మహేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ద

## "భవిష్య నిధి మీ ముంగిట" పై అవగాహన కార్యక్రమం

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ భవిష్య నిధి ఖాతాదారుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యనిధి కార్యాలయం కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో రీజనల్ భవిష్యనిధి కమిషనర్ ఎస్ తానయ్య ఆదేశాల మేరకు సోమవారం రాయికల్ పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె రామాచారి మాట్లాడుతూ ప్రతినెల 27వ తేదీన అవగాహన కార్యక్రమం నిర్వహించి భవిష్య నిధి ఖాతాదారుల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఇట్టి సేవలను ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఎన్ రమేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 28 (వాయిస్ టుడే) ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 17 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు.

ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# గంగులా పేదలపై నీకు ఇంత చిన్న చూపేందుకు.. మొదలు పెట్టి ఆరేండ్లైనా ఎందుకు పూర్తి చేస్తలేరు?

**ముప్పై కోట్లు బఫర్ పెట్టుకున్నామన్నరు గదా,పేదల ఇండ్ల కోసం నాలుగు కోట్లు ఎందుకు ఖర్చు చేస్తలేరు?**

**దరఖాస్తు చేసుకున్న పదిహేను వేల మందికి ఇవ్వలేరు కానీ,పనులు పూర్తి చేసి ఆరువందల కుటుంబాలకైనా ఇవ్వచ్చు గదా ఎందుకు ఇస్తలేరు?**

**వెంటనే డబుల్ బెడ్రూం ఇండ్లను లాటరీ పద్ధతిలో పారదర్శకంగా ఇండ్లు లేని పేదలకు కేటాయించాలి**

**నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఫైర్**



కరీంనగర్ టౌన్,ఆగస్టు, 28( వాయిస్ టుడే): పనులు మొదలు పెట్టి ఆరు సంవత్సరాలైనా డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు పూర్తి చేస్తలేరని మంత్రి గంగుల కమలాకర్ కు పేదల పై ఇంత చిన్న చూపేందుకని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. చింతకుంట వద్ద నిర్మిస్తున్న డబుల్ బెడ్రూం ఫ్లాట్ల దగ్గర నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం నగరంలో పదిహేను వేల మంది దరఖాస్తు చేసుకుంటే ఇప్పటి వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదని కనీసం ఇప్పటికైనా పూర్తి చేసి కేటాయించాలని డిమాండ్ చేశారు. నిరసనకు దిగిన వెంటనే పాలకులు పోలీసులను పంపించి నిరసన విరమించకపోతే కేసులు పెడతామని మహిళలను కూడా బెదిరింపులకు గురిచేశారని నరేందర్ రెడ్డి అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ కు ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా వెంటనే పెండింగ్ లో ఉన్న 660 డబుల్ బెడ్రూం ఫ్లాట్లు పూర్తి చేసి లాటరీ పద్ధతిలో పారదర్శకంగా అందజేయాలని నరేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రవణ్ నాయక్,కొరివి అరుణ్ కుమార్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,పొరండ్ల రమేష్, షేక్ శేహెన్షా,షబానా మహమ్మద్, బాలబద్రి శంకర్, ముల్కల కవిత,ఎగ్గడి శారద, అన్నే జ్యోతి,కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, మహాలక్ష్మి,నెల్లి నరేష్, అష్రఫ్ ఖురేషి, మహమ్మద్ భారీ, బషీర్, నాగుల సతీష్, తమ్మడి ఎజ్రా,వంగల విద్యాసాగర్, సొహేల్,రాజ్ కుమార్,హనీఫ్,పెద్దిగారి తిరుపతి, కీర్తి కుమార్,కిషన్ నాయక్,ముల్కల యోన, ఇమ్రాన్, నసీం,ఉప్పరి అజయ్ పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలో భాగంగా రక్తదానం



కరీంనగర్ ఆగష్టు 28(వాయిస్ టుడే): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలో భాగంగా కరీంనగర్లోని అయ్యుష్ బ్లడ్ బ్యాంక్‌లో జనసేన ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు కాస రాజు రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కాస రాజు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా నాయకులు కందుల రాజి రెడ్డి, అజయ్ బబ్లు, మామిడి శివ రామకృష్ణ, గాలిపెల్లి కుమార్, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత గిరిజన డిక్లరేషన్ పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ ఘనంగా సంబురాలు



కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 28( వాయిస్ టుడే): కరీంనగర్ పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద చేవెళ్లలో ప్రజా గర్జనలో దళిత గిరిజన డిక్లరేషన్ చేసిన సందర్భంగా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోతు శ్రావణ్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి స్వీట్లు పంచి సంబురాలు జరపడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమిటిరెడ్డి నరేందర్ రెడ్డి ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్ మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ దళిత గిరిజన జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని కాంగ్రెస్ పార్టీకి ఎస్టీ ఎస్సీ లు వెన్నెముకగా నిలిచారాని ఎస్సీలకు 18శాతం రిజర్వేషన్ ఎస్టీలకు 12శాతం రిజర్వేషన్ మరియు ఎస్టీలకు 3కార్పొరేషన్లు మరియు విద్య జ్యోతి కింద పదవ తరగతి పాస్ ఐతే పది వేల ప్రోత్సహం మరియు ఇంటర్ 25వేలు డిగ్రీ 50,000వేలు పీజీ చేస్తే 100,000ప్రోత్సహం చేయటం హర్షించదగ్గ విషయం ఇందారమ్మ ఇండ్లు అదే విదంగా విదేశీ విద్య ఋణం తాండల గ్రామపంచాయతీలకు 25లక్షల నిధులు కేటాయించేటం పోడు భూమికి పట్టాలు ఇవ్వటం కాంగ్రెస్ పార్టీ గొప్ప నిర్ణయాలు తీసుకుందని ఈ మంచి కార్యమాన్ని ఎస్టీ ఎస్సీ ప్రజలకు తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చే దిశగా పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి సమద్ నవాబ్ వైద్యుల అంజన్ కుమార్ ఎండి తాజ్ కొరివి అరుణ్ కుమార్ మడుపు మోహన్ వెన్న రాజ మల్లయ్య అబ్దుల్ రెహమాన్ లింగంపల్లి బాబు కుర్రపోచయ్య దన్నా సింగ్ బత్తిని చంద్రయ్య గౌడ్ గుండాటి శ్రీనివాస్ రెడ్డి షబానా మహమ్మద్ ములకల కవిత అబ్దుల్ బారి బాల భద్ర శంకర్ ఇమ్రాన్ రామిరెడ్డి రాజిరెడ్డి వంగల విద్యాసాగర్ నాగుల సతీష్ మాలోతు మహాలక్ష్మి పోరండ్ల రమేష్ ఒక్క భాస్కర్ కుమ్మల రాజకుమార్ నెల్లి నరేష్ సుంకర గణపతి జ్యోతి రెడ్డి తిరుపతి కిషన్ నాయక్ బషీర్ జీడి రమేష్ హెచ్జి అజ్మత్ హిజ్రా అనీఫ్ నాగుల సతీష్ జీలకర్ర రమేష్ శారద పాల్గొన్నారు.




## కరీంనగర్ మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షాబాజు ఉల్లా ఖాన్ నియామకం

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 28( వాయిస్ టుడే): కరీంనగర్ మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షాబాజ్ ఉల్లా ఖాన్ ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ ఉత్తర్వులు జారీ చేశారు,ఈ మేరకు నియామక పత్రాన్ని షాబాజ్ ఉల్లా ఖాన్ కు అందజేశారు.ఈ సందర్భంగా షాబాజ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని, తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు సోహెల్,మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను అన్నారు.



## రెడ్డి సంఘం మండల కమిటీ ప్రమాణ స్వీకారం

**- ముఖ్యఅతిథిగా జడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘవరెడ్డి.**

ముస్తాబాద్ ఆగస్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ఏఎంఆర్ గార్డెన్ లో రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి మండలస్థాయి రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది.జిల్లా పరిషత్ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూర్మని రామలింగారెడ్డి,రెడ్డి సంక్షేమ జిల్లా మాజీ అధ్యక్షుడు కనమేని చక్రధర్ రెడ్డి,జాతీయ అవార్డు గ్రహీత ఎల్లారెడ్డిపేట సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి,రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేందర్ రెడ్డి,ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి,మండల నూతన అధ్యక్షుడు కుంభాల చిన్న మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కుంభాల గోవర్ధన్ రెడ్డి, కోశాధికారి ఆగంరెడ్డి, నూతన కార్యవర్గ సభ్యులు,వివిధ మండల గ్రామాల రెడ్డి కుల ప్రజా ప్రతినిధులు రెడ్డి బాంధవులు పాల్గొన్నారు.